తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
11 నవంబర్ 2026
పేజీలు : 8
Follow :

కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం విక్రయించి

మద్దతు ధరను పొందాలి

- ఐకేపీ,సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ
- సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్
- రైతులు ఆరుతడి పంటలను వేయాలి : ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

సుల్తానాబాద్,నవంబర్ 10(జనంసాక్షి) :

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొలుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర తో పాటు బోనస్ను పొందాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం మండలంలోని నరసయ్యపల్లి, బొంతకుంటపల్లి, గర్రెపల్లి, భూపతిపూర్, నారాయణపూర్ గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులను పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామని అలాగే సూపర్ ఎల్నినో కారణంగా భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యాసంగిలో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సమృద్ధిగా పండే మొక్కజొన్న (మక్కలు), శెనగ వంటి ప్రత్యామ్నాయ



పంటలను సాగు చేసుకోవాలని పిలుపునిచ్చారు. దలారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉండేందుకు మండలంలో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని,సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందిస్తున్నామని స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని ధాన్యం కొనుగోళ్ల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు.ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు,సింగిల్ చైర్మన్లు, డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచ్ లు,ఉపసర్పంచ్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, రైతులు,మహిళా సంఘాలు,తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ ద్వారానే అణగారిన

వర్గాలకు సమన్యాయం

- పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ అంబాల రాజేందర్ మాదిగ

సుల్తానాబాద్,నవంబర్ 10(జనంసాక్షి) :

ఎమ్మార్పీఎస్ ద్వారానే అణగారిన వర్గాలకు సమన్యాయం లభించిందని ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ అంబాల రాజేందర్ మాదిగ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ మండల,పట్టణ నూతన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన పలువురు మాట్లాడుతూ, ఏబిసిడి వర్గీకరణ కోసం 35 సంవత్సరాలుగా పోరాడిన ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు సమన్యాయం లభించిందని వృద్ధులకు,వికలాంగులకు, వితంతువులకు, గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వాలు దిగివచ్చి పెన్షన్లు వైద్య పరీక్షలు నిర్వహించిందని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి రెండు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తే నేడు అది పది లక్షలకు చేరుకుందని ఇదంతా మందకృష్ణ కృషి అని అన్నారు.హక్కులు సాధించడం జరిగిందని ప్రస్తుతం రాజ్యాధికారమే లక్ష్యంగా మందకృష్ణ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పడే పోయే పార్టీలో మనందరం పాల్గొని రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

వార్తా లోపలి పేజీలో

సమిష్టి కృషితో ఎల్నినో ను ఎదుర్కొందాం

- ఆరుతడి పంటల వైపు రైతులు దృష్టి సారించాలి
- రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్,నవంబర్ 10(జనంసాక్షి) :

రానున్న ఎల్నినోను సమిష్టి కృషితో ఎదుర్కొని కరువును జయించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ సమావేశంలో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఏలినోవా ప్రభావం ఉందని ప్రభావాన్ని ప్రజలు రైతులు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని రైతులు ఎవరు వరి ధాన్యాన్ని పండించవద్దని ఆరు తడిపంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు.వరికి బదులు మొక్కజొన్న, వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, పత్తి, తదితర పంటలు వేయాలని తద్వారా ఎక్కువ నీరు అవసరం లేకుండా అధిక దిగుబడి పొందవచ్చునని సూచించారు. సర్పంచులు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటిని పొదుపుగా వాడుకొని ఇబ్బందులు లేకుండా



చూడాలన్నారు. జనవరి మాసం వరకే విపరీతమైన ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో ఉదయం పలు అంశాలపై సభ కొనసాగింది. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాల సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, తాసిల్దార్ ఎండిబషీరుద్దీన్, ఎంపీడీవో నీలగిరి దివ్య దర్శన్ రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నామని రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి కోదాటి సాయికిరణ్, సింగిల్ విండో చైర్మన్లు, శ్రీగిరి శ్రీనివాస్, కల్లేపల్లి జానీ, చిలుక సతీష్, గౌరవెల్లి మురళీధర్ రావు, అన్నెది భాస్కర్ రెడ్డి, సర్పంచులు ఓగుల పూజా రాజేందర్, కాంపల్లి సతీష్ కుమార్, ఎంపీ ఓ మౌనిక,మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటల సాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 10, (జనంసాక్షి) :

ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఆరు తడి పంటలు, కూరగాయలు తోటలను జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన కలెక్టర్కు సర్పంచ్ కొండ రమేష్గౌడ్ స్వాగతం పలికారు. ఆరుతడి పంటలను సాగు చేస్తున్న రైతు గుర్రాల సత్తిరెడ్డి దంపతులతో కలెక్టర్ మాట్లాడి వారి వ్యవసాయ విధానాలను తెలుసుకున్నారు. తక్కువ నీటి లభ్యత ఉన్న పరిస్థితుల్లోనూ ఆరుతడి పంటలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న సత్తిరెడ్డి దంపతులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఎల్నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, నీటి కొరత ఏర్పాడే అవకాశాలు ఉన్నందున ఆరుతడి పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, తహశీల్దార్, ఎంపిడివో, మండల వ్యవసాయ అధికారి, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రీ సర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



ముస్తాబాద్ నవంబర్ 10 (జనం సాక్షి)ముస్తాబాద్ మండలంలోని మోర్రపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ జి. నాగేశ్ , జిల్లా సర్వే అధికారి శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా రీ సర్వే ప్రక్రియ, జరుగుతున్న సర్వే పనుల పురోగతి, భూ వివరాలను పరిశీలించారు. రీ సర్వే కార్యక్రమంలో రైతులందరూ అందుబాటులో ఉండి, సర్వే సిబ్బందికి అవసరమైన భూవివరాలను అందిస్తూ పూర్తి స్థాయిలో సహకరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రీ-సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు రైతుల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి ఫారుక్,, గిర్దావర్, సర్వే సిబ్బంది , గ్రామ సర్పంచ్ బ్యూటీ రాజు నాయక్, జిపిఓ, సంబంధిత రైతులు పాల్గొన్నారు.

గన్నేరువరంలో దీపావళి సంబరాలు



గన్నేరువరం, నవంబర్ 09 (జనంసాక్షి):గన్నేరువరం మండలకేంద్రంలో కాంతాల అంజిరెడ్డి ఇందిరమ్మ ఇంటి వద్ద దీపావళి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ ఏ. శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి జి. వెంకట్ రెడ్డి,హౌసింగ్ ఏఈ ఆకుల మహేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే ఉమ్మడి బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాతంగి శిరీష అనిల్, సర్పంచ్ రంగనవేని లచ్చినర్సు ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలు వెలిగించి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేయడమే లక్ష్యమని తెలిపారు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ మాతంగి శిరీష అనిల్ ను ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశరాజు అనిల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల యాదవ సంఘం అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

వల్లంపట్లలో నూతన మండల యాదవ సంఘం కార్యవర్గానికి ఆత్మీయ సత్కారం



ఇల్లంతకుంట నవంబర్ 10(జనంసాక్షి)వల్లంపట్ల గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన శ్రీకృష్ణ గోపాల మండల యాదవ సంఘం కార్యవర్గానికి ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఓరుపుల రాములు యాదవ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, యాదవ సంఘాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల యాదవ బంధువులు ఐకమత్యంతో కలిసికట్టుగా ఉండి సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు మల్లేశం, ఉపాధ్యక్షులు రంజాన్, కోశాధికారి రాజశేఖర్, కార్యదర్శి జుర్రు రాజయ్య, సలహాదారులు నక్క రవి, వల్లంపట్ల యాదవ సంఘం అధ్యక్షులు లెంకలపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు ఒగ్గు రాజేశం, సొసైటీ అధ్యక్షులు మేకల శ్రీనివాస్‌తో పాటు గ్రామ యాదవ సంఘం సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు నాయకులపై దాడి చేసిన వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డిని సస్పెండ్ చేయండి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జాకు ఫిర్యాదు చేసిన సిపిఐ శ్రేణులు



గోదావరిఖని, జనంసాక్షి :రామగుండం కార్పొరేషన్ పరిధిలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎల్బీనగర్ తిలక్ నగర్ శాఖల లోని షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ సిపిఐ శ్రేణులు నిరసన కార్యక్రమం చేస్తే అక్కడికి వచ్చిన సీఐ ఇంద్రసేనారెడ్డి సిపిఐ శ్రేణులతో దురుసుగా ప్రవర్తించి ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా విచక్షణ కోల్పోయిన సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జాకు సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం నేతృత్వంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ "రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని కాంప్లెక్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఐ శ్రేణులు పోరాటం చేస్తుంటే గోదావరిఖని వన్టౌన్ సీఐ విచక్షణ కోల్పోయి మెడల మీద దాడి చేస్తూ బట్టలు చింపి రౌడీ లా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. పిచ్చి బొమ్మ దగ్ధం చేసిన దానికి చట్టంలో ఉన్నటువంటి దాని ప్రకారం చర్యలు తీసుకుంటే మేము చట్టాన్ని కచ్చితంగా గౌరవిస్తాం కానీ చట్టాన్ని వేరే ఉద్దేశంతో సిపిఐ నాయకులకు దాడి చేస్తే చూస్తూ ఊరుకో అని అన్నారు గోదావరిఖని సీఐగా ప్రతి ఒక్కరితో దు రుసు ప్రవర్తన తప్ప ఏ ఒక్కరితో సరైన పద్ధతిలో ఉండడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రెండు సంవత్సరాల తర్వాత ట్రాన్స్ఫర్ కావాల్సిన అధికారులు స్థానిక శాసనసభ్యులు మద్దతుతో మూడు సంవత్సరాలుగా ఇక్కడే కొనసాగుతూ అనేక వివాదాలకు వివాదాస్పద ఘటనలకు కేంద్రబిందువుగా మారుతున్నా సీఐని ఇప్పటికైనా సస్పెండ్ చేయాలని అన్నారు. దళిత నాయకులు అని తెలిసి కూడా దాడి చేసిన సిఐపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిఐకి గౌరవ మర్యాదలు ఇచ్చి పుచ్చుకునే సంస్కృతి లేదని దుయ్యబట్టారు. సిఐ ఇంద్రసేనారెడ్డి ఒక కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తున్నారని ఈ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. సీఐ ఇంద్రసేనారెడ్డిని సస్పెండ్ చేసేంతవరకు సిపిఐ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్,గోషిక మోహన్, సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు శనిగరపు చంద్రశేఖర్, రేణుకుంట్ల ప్రీతం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆసాల నవీన్ ఉన్నారు.

మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

- **ఒత్తిడి, ఆందోళనలను మనసులో దాచుకోవద్దు**
- **సమస్యలను పంచుకుని సహాయం పొందాలి**



సిరికొండ, నవంబర్ 10 జనం సాక్షి:సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో మంగళవారం మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. "మానసిక ఆరోగ్యం మనందరి హక్కు -- అర్థం చేసుకోండి, మాట్లాడండి, సహాయం పొందండి" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రీతి సువర్చల, నిజామాబాద్ ఫీల్డ్ టీం సభ్యులు వంశీ, మురళి పాల్గొని విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదని, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు చదువులో ఒత్తిడి, భయం, ఆందోళన, నిరాశ వంటి సమస్యలను ఎదుర్కొన్నప్పుడు వాటిని మనసులోనే దాచుకోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కౌన్సిలర్లతో స్వేచ్ఛగా పంచుకోవాలని తెలిపారు. సమస్యలను గుర్తించి సరైన సమయంలో తగిన సహాయం పొందడం ద్వారా ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని వివరించారు. మానసిక ఆరోగ్య సహాయం కోసం అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1800-599-1393 గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే సమస్యలను ఉపాధ్యాయులతో నిర్భయంగా పంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, కౌన్సిలర్ ప్రీతి సువర్చల, ఫీల్డ్ టీం సభ్యులు వంశీ, మురళి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై ఆయిల్ పామ్ రైతులు అప్రమత్తంగా ఉండాలి

- **నీటి యాజమాన్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి**
- **ఎకరానికి ఏటా రూ.4,200 నిర్వహణ రాయితీ,**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10(జనం సాక్షి)ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్ పామ్ రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జ్యోతి సూచించారు. మద్నూర్ మండలం చిన్న ఎక్లారా గ్రామంలో ఆయిల్ పామ్ సాగు పద్ధతులు, పంట యాజమాన్య మెళకువలు, ప్రభుత్వ రాయితీలపై రైతులకు ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగి, వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున ఆయిల్ పామ్ తోటల్లో నీటి యాజమాన్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. బిందు సేద్యం ద్వారా అవసరమైన మేరకు నీటిని అందించాలని, మొక్కల చుట్టూ తేమ నిల్వ ఉండేందుకు మల్చింగ్ చేపట్టాలని, కలుపు మొక్కలను నియంత్రించాలని సూచించారు. ఎండ తీవ్రత నుంచి మొక్కలను రక్షిస్తూ, సిఫార్సు చేసిన మోతాదులో ఎరువులు వినియోగించాలని పేర్కొన్నారు.ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా మొక్కలు, బిందు సేద్యం పరికరాలపై రాయితీలు అందిస్తోందని తెలిపారు. తోటల నిర్వహణ కోసం ఎకరానికి సంవత్సరానికి రూ.4,200 చొప్పున నిర్వహణ రాయితీ కల్పిస్తున్నట్లు వివరించారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ జగదీష్ చంద్రబాబు మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులు పాటించి, ఉద్యాన శాఖ, కంపెనీ అధికారులు అందించే సాంకేతిక సూచనలను అనుసరించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉద్యాన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారి, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సిబ్బంది, ఉద్యాన శాఖ సిబ్బందితో పాటు సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తండ్రీకూతుళ్లు

- పార్థివ దేహాలకు నివాళులర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- బాధిత కుటుంబాన్ని పరామర్శించి.ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి
- ప్రభుత్వం తరపున అండగా ఉంటామని భరోసా



చిగురుమామిడి నవంబర్ 10 (జనంసాక్షి):సిద్దిపేట – హుస్నాబాద్ ప్రధాన రహదారిపై హుస్నాబాద్ మండలం పందిళ్ల శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది.ఈ ప్రమాదంలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పైడిపల్లి శ్రీకాంత్ (33), ఆయన తొమ్మిదేళ్ల కుమార్తె మహాన్వి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.మంగళవారం మృతుల స్వగ్రామమైన కొండాపూర్‌కు చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీకాంత్, మహాన్వి‌ల పార్థివ దేహాలకు పూలమాలలు వేసి అశ్రునయనాలతో నివాళులర్పించారు.ఒకే కుటుంబంలో యాజమానితో పాటు చిన్నారి కూతురు కూడా రోడ్డు ప్రమాద మహమ్మారికి బలికావడం అత్యంత హృదయవిదారకమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మృతుల కుటుంబ సభ్యులను, బంధువులను కలిసి మంత్రి ఓదార్చారు.వారిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.గుండెకోతతో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని,అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,నాయకులు వంగర మల్లేశం,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, బింగి రాజేంద్రప్రసాద్,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతులకు నివాళులర్పించారు.

బోయినపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



బోయినపల్లి, నవంబర్ 10 (జనం సాక్షి)రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందుతున్న పోలీస్ సేవలను నిరంతరం పర్యవేక్షించే క్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మంగళవారం బోయినపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ లో కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను ఆయన కూలంకషంగా పరిశీలించారు. ప్రతి కేసులో నిబంధనల ప్రకారం సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే స్టేషన్ రికార్డులు, కేసు డైరీలు, వివిధ రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ సమస్యలతో స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడి పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. వారి సమస్యలపై తక్షణమే స్పందించి చట్టపరమైన పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.నేరాల నియంత్రణపై నిఘా: స్టేషన్ పరిధిలో నేర నియంత్రణే లక్ష్యంగా పెట్రోలింగ్, రాత్రి గస్తీ ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు, నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, నేరాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మాదకద్రవ్యాలపై జీరో టాలరెన్స్: గంజాయి, డ్రగ్స్, ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని అమలు చేయాలన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా గ్రామాల్లో, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.సైబర్ నేరాలపై అవగాహన: ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ, కేవైసీ మోసాలు, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్ వంటి సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.రహదారి భద్రత: డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ల వాహన వినియోగం, మడిఫైడ్ సైలెన్సర్ల వినియోగంపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఎస్పీ వెంట సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

గృహ అవసరాల కోసం సౌర విద్యుత్‌ను వినియోగించుకోవాలి

ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి ఎస్ఈ గంగాధర్



మంథని, నవంబరు 10, (జనంసాక్షి): పెద్దపల్లి జిల్లా మంథని పురపాలక కార్యాలయంలో ప్రధాన మంత్రి సూర్య ఇంటి పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ, తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ, సౌర విద్యుత్ విక్రయ దారుల సంయుక్త ఆధ్వర్యంలో, కేంద్ర నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు సౌర విద్యుత్ పై ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సౌర విద్యుత్ వినియోగం, ఇంటి పైకప్పు సౌర వ్యవస్థలు మరియు ప్రధాన మంత్రి సూర్య ఇంటి పథకం ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పర్యవేక్షక ఇంజనీరు గంగాధర్ మాట్లాడుతూ.. గృహ అవసరాల కోసం సౌర విద్యుత్ ను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ జిల్లా నిర్వాహకులు మనోహర్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి సూర్య ఇంటి పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న రాయితీ వివరాలను ప్రజలకు వివరించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబం ఈ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పురపాలక అధ్యక్షులు పోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని పురపాలక సంఘంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటి పైకప్పు సౌర వ్యవస్థల ఏర్పాటు, ప్రభుత్వ రాయితీ, బ్యాంకు రుణ సదుపాయాలు, ప్రధాన మంత్రి సూర్య ఇంటి పథకం ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం, అలాగే పర్యావరణహితమైన పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ప్రతి వార్డు సభ్యులు సౌర విద్యుత్ ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి సూర్య ఇంటి పథకం మార్గదర్శకాల ప్రకారం 3 కిలోవాట్ వరకు సౌర వ్యవస్థల ఏర్పాటుకు, 2 లక్షల రూపాయల వరకు రుణ సదుపాయం అందుబాటులో ఉందని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పైకప్పులపై 3 కిలోవాట్ సామర్థ్యం గల సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకొని, 300 యూనిట్ల వరకు అవసరమైన విద్యుత్ ను స్వయంగా ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. విద్యుత్ కొనుగోలు చేసే పరిస్థితి నుండి విద్యుత్ ఉత్పత్తి చేసి ఆదాయం పొందేలాగా వినియోగదారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పురపాలక ఉపాధ్యక్షులు ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు కుర్ర లింగయ్య, మారుపాక నిహారిక, పెంటరి రాజు, ఎల్లెంకి వంశీధర్, మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, మార్కెట్ సంఘం అధ్యక్షులు కుడుదుల వెంకన్న, నాయకులు ఎరుకల రమేష్, జంబోజు సమ్మయ్య, లైశెట్టి రాజు, వేముల సమ్మయ్య, విద్యుత్ నియంత్రణ సంఘం అధ్యక్షులు శశి భూషణ్ కాచే, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు, తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ అధికారులు, సౌర విద్యుత్ విక్రయదారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీరు గంగాధర్, జిల్లా నిర్వాహకులు మనోహర్, పురపాలక కమిషనర్ మనోహర్, సహాయ అభివృద్ధి అధికారి లక్ష్మీకాంత్ రావు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు కీలక అప్డేట్

గ్రామ పంచాయతీలకు కొత్త బ్యాంకు ఖాతాలు



మంథని, నవంబర్ 10, (జనంసాక్షి) : రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల సొంత ఆదాయం (ఓఎస్ఆర్), ఖర్చుల నిర్వహణ కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతాలను తెరవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ డి.దివ్య కీలక ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం పంచాయతీలకు వచ్చే అన్ని రకాల ఆదాయాలు, నిధులను వెంటనే జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకులు లేదా పోస్టాఫీసుల్లో జమ చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా జీపీల సొంత ఆదాయం, వ్యయాల కోసం ప్రత్యేకంగా 'జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతాలు' ప్రారంభించాలని అన్ని జిల్లాల పంచాయతీ అధికారులను (డీపీఓలను) ఆదేశించారు. జీపీల నూతన ఖాతాల నిర్వహణ బాధ్యతలను ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 31 జిల్లాలను ఈ రెండు బ్యాంకులకు విభజించారు.సంబంధిత డీపీఓలు ప్రక్రియను స్పీడప్ చేయాలని కమిషనర్ ఆదేశించారు.

ప్రభుత్వ కళాశాల పేద విద్యార్థికి అధ్యాపకుల ఆర్థిక సహాయం



చిగురుమామిడి నవంబర్ 10(జనంసాక్షి):మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేకొండ గ్రామానికి చెందిన బొడ్డు అంజలి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది.ఇటీవల అంజలి తండ్రి బొడ్డు కొమురయ్య తీవ్ర అనారోగ్యానికి గురై అకాల మరణం చెందారు,విద్యార్థిని కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ,అధ్యాపకులు మంగళ వారం రేకొండలోని విద్యార్థిని ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి,ఆరువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంజలి ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేసే వరకు అమ్మాయికి కావాల్సిన అన్ని రకాల పాఠ్యపుస్తకాలను,పరీక్ష ఫీజులను కళాశాల సిబ్బంది బరిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ,అధ్యాపకులు జనార్దన్, రవికుమార్, గోవర్ధన్ రెడ్డి, మహేందర్, చంద్రశేఖర్, మమత, స్వరూప, కవిత పాల్గొన్నారు.

బాధితుడికి 'ఎల్ ఓ సి' అందజేత



బోయినపల్లి, నవంబర్ 10 (జనం సాక్షి) అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద బాధితుడికి ప్రభుత్వం నుంచి వైద్య చికిత్స కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు అయింది.మండల పరిధిలోని మర్రపేట గ్రామానికి చెందిన నక్క కార్తీక్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం వెంటనే స్పందించారు. బాధితుడికి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించే నిమిత్తం ప్రభుత్వం ద్వారా రూ. 5,00,000 విలువైన ఎల్ఓసీ ని మంజూరు చేయించారు.మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని హైదరాబాద్‌లో బాధితుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు భీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుపుల ప్రవీణ్, బోయినపల్లి వార్డు సభ్యుడు చౌదరి శ్రీధర్ పాల్గొన్నారు.

శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా

విద్యా వాలంటీర్‌కు రూ.10 వేల ఆర్థిక సాయం



సిరికొండ, నవంబర్ 10 జనం సాక్షి:గ్లోబల్ ఇన్‌స్పిరేషన్ అవార్డు గ్రహీత, శ్రీని ఫౌండేషన్ డైరెక్టర్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా గడ్కోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా వాలంటీర్‌గా పనిచేస్తున్న సరితకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పాఠశాలలో రెగ్యులర్ సోషల్ టీచర్ లేకపోవడంతో విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ఆమెకు రెండు నెలల గౌరవ వేతనాన్ని అందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ రాచకొండ దేవగౌడ్, సభ్యులు కాసుల సంతోష్, రామకృష్ణ పిట్ల, కామారెడ్డి సంతోష్, పి. నరహరి మాట్లాడుతూ మారుమూల గ్రామంలో జన్మించిన రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తన కృషి, పట్టుదలతో అంతర్జాతీయ స్థాయికి ఎదగడం ఈ ప్రాంతానికి గర్వకారణమని అన్నారు. గల్ఫ్ బ్యాంకులో మేనేజర్ స్థాయి నుంచి స్పిన్ బ్యాంక్ డైరెక్టర్‌గా ఎదిగి, అనంతరం మెన్సా ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీని స్థాపించి సీఈఓగా బాధ్యతలు చేపట్టడం విశేషమని పేర్కొన్నారు.గడ్కోల్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిగా ఆయన సాధించిన విజయాలు నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని లక్ష్యసాధనకు పట్టుదలతో కృషి చేయాలని, నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ

క్రమశిక్షణ, బాధ్యతాయుత ప్రవర్తనతో విద్యనభ్యసించాలి : ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి



సిరికొండ, నవంబర్ 10 జనం సాక్షి:సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ (ఏఏపీసీ) చైర్మన్ పులి విజయ, పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు ఐడీ కార్డులను అందజేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, సంక్షేమానికి పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఐడీ కార్డుల వినియోగం ద్వారా విద్యార్థుల్లో పాఠశాల పట్ల బాధ్యత, క్రమశిక్షణ భావన మరింత పెంపొందుతుందని తెలిపారు.

పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండ

25 మంది లబ్ధిదారులకు రూ.5.75 లక్షల విలువైన చెక్కుల పంపిణీ



ఇబ్రహీంపట్నం నవంబర్ 10 జనం సాక్షి: ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.5,75,000 (ఐదు లక్షల డెబ్భై ఐదు వేల రూపాయలు) విలువైన చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. పేద ప్రజలకు వైద్యపరంగా, ఆర్థికంగా అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయ నిధి పట్ల హర్షం వ్యక్తం చేశా

ప్రత్యామ్నాయ పంటల సాగుతోనే రైతులకు అధిక ఆదాయం

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



గంభీరావుపేట, నవంబర్ 10, జనం సాక్షి:ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం రాజేశ్వరరావు నగర్‌లో నిర్వహించిన 'కేతు బచావో అభియాన్' కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న ఉత్తమ రైతులను సన్మానించారు.కలెక్టర్ మాట్లాడుతూ.. నీటి వినియోగం అధికంగా ఉండే వరి సాగుకు బదులుగా ఆయిల్‌పామ్, నువ్వులు, వేరుశనగ, కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు సాగు చేయాలని సూచించారు. గత ఏడాది మండలంలో భూగర్భ జలాలు 5.96 మీటర్ల లోతులో ఉండగా, ప్రస్తుతం 8.39 మీటర్లకు పడిపోయాయని తెలిపారు. విద్యుత్ వినియోగం సైతం 25 శాతం పెరిగిందన్నారు.ఆయిల్‌పామ్ సాగుతో పాటు మొదటి మూడేళ్లు అంతర పంటలు వేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. రైతులకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు, మొక్కలు అందిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో గత సీజన్‌లో పంట మార్పిడిపై అవగాహనతో 40 వేల ఎకరాల వరకు వరి సాగు తగ్గిందని, 700 ఎకరాలకు పైగా ఆయిల్‌పామ్ సాగు విస్తరించిందని వెల్లడించారు.ప్రతి రైతు నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని, వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అష్టల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్‌బాబు, ఫ్యాక్స్ చైర్మన్ వేషాల వెంకటి,తహసీల్దార్ మారుతిరెడ్డి, ఎంపీడీవో రాజేందర్, సర్పంచ్ పిట్ల బాబు, గజ సింగవరం సర్పంచ్ ఉమా రెడ్డి విమల, ఏపీవో అరుణ ఏపీఎం దేవరాజు, జిపిఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌ను కరువు జిల్లాగా ప్రకటించాలి

ఎండిన పంటలకు ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు పరిహారం ఇవ్వాలి: చాడ వెంకటరెడ్డి



కరీంనగర్ టౌన్, నవంబర్ 10, (జనం సాక్షి)ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ మంగళవారం సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. వర్షాభావం, సాగునీటి కొరతతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు రూ.30 వేలు, పత్తి, మిర్చి పంటలకు రూ.50 వేలు, ఇతర పంటలకు రూ.20 వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో నెలకొన్న కరువును జాతీయ విపత్తుగా ప్రకటించేలా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరారు.జిల్లాలో కేవలం మూడు మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించడం సరికాదని, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి కరీంనగర్‌ను కరువు జిల్లాగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కోరారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, జిల్లా నాయకులు, రైతు సంఘం, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెకు చాడ వెంకటరెడ్డి మద్దతు

29వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె.. డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



కరీంనగర్ టౌన్, నవంబర్ 10, (జనం సాక్షి)తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కాసిరెడ్డి మణికంఠరెడ్డి సమ్మె శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజారోగ్య సేవలను బలోపేతం చేయడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని కోరారు.ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 29 రోజులుగా ఉద్యోగులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి వారితో చర్చలు జరపాలని, న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రతిభ చాటిన నలంద విద్యార్థులు



ఆర్మూర్,నవంబర్ 10 (జనంసాక్షి):ఆర్మూర్ మామిడిపల్లిలో గల నలంద హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రతిభ చాటారు. ఈ అభ్యస్ హైదరాబాద్ వారు గత నెల 31వ తేదీ శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఇట్టి ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్ ను రాష్ట్రస్థాయి నిర్వహించిన ఇట్టి పరీక్షల్లో 50 స్కూల్స్ నుండి 500 విద్యార్థులు పరీక్షలు రాశారు.కాంపిటీటివ్ పరీక్షలైన ఆర్య బట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్ రాష్ట్రస్థాయి పరీక్షల్లో నలంద విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు.ఐదో తరగతి చదువుతున్న జీ.ధనుశ్రీ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు.9వ తరగతి చదువుతున్న కే.నితీష రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు.ఏడో తరగతి లో పి.రుత్విక్ రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించారు. విద్యార్థులను నలంద యాజమాన్యం సర్టిఫికెట్ మెడల్స్ తో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలో మొట్టమొదటి ఐఐటి,ఒలంపియాడ్ తరగతులు నలంద స్కూల్ నిర్వహిస్తుందని గర్వంగా చెప్పారు.గత ఐదు సంవత్సరాలుగా ఐఐటి,ఒలంపియాడ్ అకాడమిక్స్,ఈ అభ్యస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఐఐటీ, ఒలంపియాడ్ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రతి కాంపిటేటివ్ పరీక్షల్లో మా విద్యార్థులు ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. ఐఐటీ,ఒలంపియాడ్ ఉపాధ్యాయులైన శ్వేత,నితీశ, వెంకటేష్, రాజ శేకర్‌లను అభినందించారు.

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమాను

ప్రతి ఒక్కరూ స ద్వినియోగం చేసుకోవాలి



- 3 వ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్

- 2 లక్షల బీమా పరిహారం అందజేసిన కౌన్సిలర్

సుల్తానాబాద్, నవంబర్ 10(జనంసాక్షి) : ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 3వ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన బండారి రాజకు మార్ గత ఏడాది ఫిబ్రవ రిలో అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన తల్లిదం డ్రులు బండారి మొండయ్య, పోషక్కలకు ఏకైక కుమా రుడు. రాజ కుమార్ సుల్తానాబాద్ భారతీయ స్టేట్ బ్యాంకు లోని తన పొదుపు ఖాతాకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం కింద బీమా చే యించు కున్నాడు.ఈ బీమా పథకం ద్వారా మృతుడి కుటుంబానికి మంగళవారం బ్యాంకు నిర్వాహకులతో కలిసి రూ.2 లక్షల బీమా పరిహారాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా 3వ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఇటువంటి బీమా పథకాలు ఆపద సమయంలో కుటుంబా లకు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



అంబేద్కర్ సంఘం సర్వోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

లింగంపేట్ నవంబర్ 10(జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఈ నెల 14న శనివారం హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకల ఆహ్వాన కరపత్రాన్ని మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు నెల్లూరి గంగారాం, సహా చట్టం రాష్ట్ర కార్యదర్శి లెగ్గేల రాజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లెగ్గేల.రాజు మాట్లాడుతు... 1976లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ గ్రహీత, డాక్టర్ జే.బి. రాజు అంబేద్కర్ యువజన సంఘాన్ని స్థాపించారని గుర్తుచేశారు. ఆ తర్వాత ప్రథమ అధ్యక్షుడిగా దాసరి నారాయణ రావు బాధ్యతలు నిర్వహించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఈ సంఘానికి 'తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం'గా నామకరణం చేస్తూ తీర్మానం చేశారని తెలిపారు.కేవలం ఎస్సీలు మాత్రమే కాకుండా సబ్బండ వర్గాల ప్రజలను సభ్యులుగా చేర్చుకునే విశిష్టమైన ఏకైక సంఘం అంబేద్కర్ యువజన సంఘం అని వారు పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకున్న ఈ శుభసందర్భంలో నిర్వహిస్తున్న స్వర్ణోత్సవ వేడుకలను జయప్రదం చేయడానికి లింగంపేట్ మండల వ్యాప్తంగా ప్రజలు, యువకులు అత్యధిక సంఖ్యలో తరలివెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు నెల్లూరి గంగారాం, సహా చట్టంఎ రాష్ట్ర కార్యదర్శి లెగ్గేల రాజుతో పాటు మాజీ సర్పంచ్ లక్ష్మణ్, సాయిలు, అల్లూరి, సాయిరామ్, పోచయ్య, భూపతి, సాయిలు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాల్ అంబేద్కర్ ఐలాండ్ ను సందర్శించిన మున్సిపల్ బృందం

సుల్తానాబాద్,నవంబర్ 10(జనంసాక్షి) :



ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ టి రమేష్, కౌన్సిలర్ వరప్రదీప్, ఆరెపల్లి రాజయ్య ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించడం జరిగింది. సుల్తానాబాద్ అంబేద్కర్ ఐ లాండ్ ఏర్పాటు లోభాగంగా మంచిర్యాలలో ఉన్నటువంటి అంబేద్కర్ డిజైన్ సుల్తానాబాద్ లో ఏర్పాటు చేయడానికి, మంచిర్యాల అంబేద్కర్ ఐలాండ్ ను పరిశీలించాలని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఆదేశించడంతో, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, గౌరవ సలహాదారు మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ ఆధ్వర్యంలో సందర్శించి, పరిశీలించారు. సోమవారం రాత్రి ప్రభుత్వ విప్ విజయ రమణారావు రానున్న అంబేద్కర్ జయంతి వరకు సుల్తానాబాద్ లో తాను ఇచ్చినటువంటి హామీ మేరకు 50 లక్షల రూపాయలతో అంబేద్కర్ విగ్రహ ఐలాండ్ తో పాటు కాంస్య విగ్రహం ఏర్పాటు చేయుటకు వెంటనే టెండర్ పిలవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ నేపథ్యంలో, అంబేద్కర్ సంఘం నాయకులతో కలిసి మునిసిపల్ కమిషనర్ టి రమేష్, మండల విద్యాధికారి గౌరవ సలహాదారు ఆరెపల్లి రాజయ్య, ఏడవవార్డు కౌన్సిలర్ వరప్రదీప్, మున్సిపల్ ఏఈ రాజ్ కుమార్, మంచిర్యాల్ మున్సిపల్ ఏఈ, అంబేద్కర్ సంఘం సీనియర్ నేతలు న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్యాంసుందర్,న్యాతరి శ్రీనివాస్, న్యాతరి రాములు తదితరులు పాల్గొని సందర్శించడం జరిగిందని తెలిపారు.

థాంగ్ టా జాతీయ పోటీల్లో పాల్గొన్న ఐపీఎస్ విద్యార్థి

- విద్యార్థిని అభినందించిన పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ

సుల్తానాబాద్,నవంబర్ 10(జనంసాక్షి) :

ఢిల్లీలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి థాంగ్ టా పోటీల్లో ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి పాల్గొని ప్రతిభ చాటాడు. 17 సంవత్సరాల బాలుర విభాగంలో పదో తరగతి చదువుతున్న టి. మనోజ్ కార్తి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రం అందుకున్నాడు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ విద్యార్థికి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మనోజ్ కార్తి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, రజిత, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన 87మందికి గృహ జ్యోతిని అమలు చెయ్యాలి

అధికారుల తప్పిదంతో అర్హులకు అందని గృహ జ్యోతి పథకం..

కలెక్టరేట్‌లో ఆర్డీఓ షర్మిలకు వినతిపత్రం అందజేసిన ముదిమణిక్యం సర్పంచ్ బోయిని రమేష్..



చిగురుమామిడి నవంబర్ 10(జనంసాక్షి):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'గృహ జ్యోతి' పథకం కింద అర్హులైన నిరుపేదలకు జీరో కరెంట్ బిల్లు వర్తింపజేయాలని కోరుతూ చిగురుమామిడి మండలం ముదిమణిక్యం గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆర్డీఓ షర్మిలకు వినతిపత్రం సమర్పించారు.
గ్రామ పరిధి లోని 87మంది అర్హులైన లబ్ధిదారుల జాబితాను అందజేసినట్లు సర్పంచ్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోయిని రమేష్ మాట్లాడుతూ గతంలో పనిచేసిన అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ 87మంది నిరుపేద లబ్ధిదారుల పేర్లు ఆన్‌లైన్ లో ఎంట్రీ కాలేదని తెలిపారు. దీనివల్ల అర్హులైనప్పటికీ వీరికి గృహ జ్యోతి పథకం అమలు కావడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే లబ్ధిదారుల వివరాలను కంప్యూటర్‌లో నమోదు (డేటా ఎంట్రీ) చేసి, వారికి ఉచిత విద్యుత్ లబ్ధి చేకూరేలా చూడాలని ఆర్డీఓను కోరారు.
ఈ సమస్యపై సానుకూలంగా స్పందించిన ఆర్డీఓ షర్మిల తక్షణమే పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిమణిక్యం గ్రామ ఉపసర్పంచ్ పూదరి పరశురాములు,వార్డు సభ్యులు పచ్చిమట్ల శ్రీనివాస్,పోతరాజు మునీందర్ తదితరులు పాల్గొన్నారు.





కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి



చొప్పదండి ,నవంబర్ 10 (జనం సాక్షి):
రైతుల సౌకర్యార్థం గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ ధాన్యమును విక్రయించి మద్దతు ధరను పొంది కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు మండలంలోని రుక్మాపూర్, చాకుంట, కొలిమికుంట, భూపాలపట్నం గ్రామాలలో చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన చొప్పదండి సింగిల్ విండో చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం మద్దతు ధరకు రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, రైతుల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజనపురం చందు, అర్నకొండ సింగిల్ విండో చైర్మన్ ఎన్నం మనోహర్, రుక్మాపూర్ సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్, చాకుంట సర్పంచ్ పురం మాధవి రాజేశం, కొలిమికుంట సర్పంచ్ చొక్కాల తిరుపతి, భూపాలపట్నం సర్పంచ్ మడిపెల్లి సంజీవ్, చొప్పదండి మున్సిపల్ చైర్మన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మున్సిపల్ ఫోరం అధ్యక్షులు గుర్రం సుజీత్ రెడ్డి, కౌన్సిలర్స్ పిట్టల వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు మహేశుని సంధ్య మల్లేశం, పాక్స్ డైరెక్టర్స్ కొట్టె చందు, చొక్కల్ల కనకయ్య, గంకిడి కృష్ణారెడ్డి, గాండ్ల రాజయ్య, పూదరి సత్యం, మణిశంకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్యాక్స్ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి మరియు సిబ్బంది నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల చందు, నెరుమట్ల మల్లేశం, పత్తిపాక నరేష్, ఉప సర్పంచులు కోటగిరి తిరుపతి, ఏముండ్ల చంద్రశేఖర్, పంజాల లక్ష్మణ్, పెద్ది రాజేందర్,నెరుమట్ల మోహన్, సోమిడి శ్రీనివాస్,నల్లాల అఖిల్ బండారి రాజేష్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు వ్యాక్సిన్ తప్పనిసరి

డాక్టర్ హిమబిందు

లింగంపేట్ నవంబర్ 10(జనం సాక్షి)
బాలికలకు హెచ్పివి వ్యాక్సినేషన్ తప్పనిసరి అని మండల వైద్యాధికారి డాక్టర్ హిమబిందు అన్నారు. మంగళవారం లింగంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 32 మందికి బాలికలకు హెప్పీవీటి టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. వ్యాక్సిన్ యొక్క ప్రాముఖ్యతను బాలికలకు వివరించారు. సర్వైకల్ క్యాన్సర్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కి ప్రధాన కారణం. అన్నారు.-ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వలన భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం నుండి దాదాపు 90% వరకు రక్షణ లభిస్తుంది.నీ 9 నుండి 14 సంవత్సరాల వయస్సులో ఈ టీకా వేయించుకోవడం అత్యంత మంచిది ఈ టీకా పూర్తిగా సురక్షితమైనది, ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది. భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు.ఎల్లారెడ్డి డివిజన్ సబ్ యూనిట్ ఆఫీసర్ . వెంకటనారాయణ లాభాల గురించి వివరించారు . వ్యాక్సినేషన్ వలన బాలికల భవిష్యత్తు ఆరోగ్యంగా ఉంటుందని, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి ముందే రక్షణ పొందవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి సహకరించి ప్రతి బాలికకు టీకా అందేలా చూడాలని కోరారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని 100% విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి. హిమబిందు ప్రిన్సిపల్ వాసంతి సి హెచ్ ఓ రమేష్ యూనిట్ ఆఫీసర్ వెంకటరమణ-సూపర్ వైజర్లు: ఫారిదా, యాదగిరిఆరోగ్య కార్యకర్తలు: నౌషీన్, కవిత, రజిని తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను

సందర్శించిన డిఆర్డిఓ: దామోదర్ రెడ్డి

భిక్కనూరు నవంబర్ 10 (జనంసాక్షి):
భిక్కనూరు మండలంలోని కంచర్ల, పెద్దమల్లారెడ్డి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం జిల్లా గ్రామిణ అభివృద్ధి సంస్థ అధికారి దామోదర్ రెడ్డి,ఏపీఎం సాయిలుతో కలిసి సందర్శించారు.అనంతరం కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం తేమశాతాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతూ వరిధాన్యం వాటి నాణ్యత,తేమశాతం వంటి పలు అంశాలను రైతులకు తెలిపారు. ఈసందర్భంగా కొనుగోలు చేసే సిబ్బందితో మాట్లాడుతూ శుభ్రపరిచే యంత్రాల ద్వారా వరి ధాన్యం శుభ్రం చేసి ప్రేమశాతాన్ని పరిశీలిస్తూ ప్రభుత్వ నిబంధన ప్రకారం కొనుగోలు చేయాలని సూచించారు.కొనుగోలు చేసే వరి ధాన్యం తరలించడానికి జిపిఎస్ సౌకర్యం కలిగిన వాహనాల ద్వారా కేటాయింపు ఉన్న గోదాములకు వరి ధాన్యాన్ని త్వరగా తరలించాలని తెలిపారు. అనంతరం కొనుగోలు కేంద్రంలో రికార్డులను సంబంధిత పత్రాలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. వరి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

రైతు వేదికలో షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే: కాటిపల్లి వెంకటరమణారెడ్డి

భిక్కనూరు నవంబర్ 10 (జనంసాక్షి):
భిక్కనూరు మండల కేంద్రంలో రైతు వేదికలో మంగళవారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణరెడ్డి పాల్గొని 60 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి సునిత, జూనియర్ అసిస్టెంట్ పరమాత్మ గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఎలినో ప్రభావం పై కళాజాత ప్రదర్శన



లింగంపేట్ నవంబర్ 10(జనం సాక్షి)
ఎలినో ప్రభావం పై ఉపాధి కూలీ పనుల వద్ద మంగళవారం తెలంగాణ సాంస్కృత సారధి కళాకారులు కళా ప్రదర్శన నిర్వహించారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం లింగంపేట మండలంలోని అయ్య పల్లి సమీపంలో బివి రాంజీ ఉపాధి పనుల వద్ద కళాకారుల బృందం ఆటపాటలతో ఎలినో ప్రభావం ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు రానున్నరకలం లో తాగునీరు తోపాటు తదితర అంశాల గురించి పాటల ద్వారా ఆటల ద్వారా వివరించారు. కూలీలు ఆసక్తితో తిలకించారు. వెల్లిన ప్రభావం వల్ల ఆర్థర్ పంటలు సాగు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ పనులకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోనె లింగం, క్షేత్ర సహాయకులు శివరాం , కళాకారుల బృందం కూలీలు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై రైతులకు సూచన

- రైతులు అప్రమత్తంగా ఉండాలి
- తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి
- ఖేత్ బచావో అభియాన్‌లో కేవీకే శాస్త్రవేత్త డా. శ్రీనివాసరెడ్డి సూచన



శంకరపట్నం నవంబర్ 10 జనంసాక్షి: ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్త డా.శ్రీనివాసరెడ్డి సూచించారు. మంగళవారం శంకరపట్నం మండలం మొలంగూర్ రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ అవగాహన కార్యక్రమంలో ఆయన రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల సాగు చేపట్టాలని, నీటిని పొదుపుగా వినియోగిస్తూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈసారి వరి సాగుకు దూరంగా ఉండాలని, తక్కువ కాలపరిమితి, తక్కువ నీటి అవసరం కలిగిన అపరాలు, నూనె గింజలు, ఇతర ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు. పంటల ఎంపికలో వాతావరణ పరిస్థితులు, నీటి వనరులను పరిగణనలోకి తీసుకోవాలని వివరించారు.వ్యవసాయంలో నీటి సంరక్షణ, నేల సారవంతతను కాపాడుకోవడం, పంటల ఎంపికలో తగిన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మక్త గ్రామ సర్పంచ్ నేలవేణి మహేష్, ఏఈవో కీర్తన, ఉప సర్పంచులు శ్రీనివాస్, సుభాష్ రెడ్డి, కొండల్ రెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి 11 మంది పట్టివేత

జూదం ఒక నేరం.. జూదానికి ఉండాలి దూరం: ఎస్ఐ

పెద్ద కొడప్గల్ నవంబర్ 10 (జనంసాక్షి):

మండలంలోని బేగంపూర్ గ్రామంలో మంగళవారం పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. 11 మంది వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుంచి 87,620 రూపాయల నగదు, 9 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపారు. వారిపై తెలంగాణ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జూదం ఒక నేరం అని జూదానికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని తెలిపారు.

ఫోర్ వే లైన్ రోడ్డు పనులకు సర్వే

మంథని ఎమ్మార్వో ఆరిఫోద్దీన్



మంథని, నవంబర్ 10, (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా మంథని గోదావరి నది నుండి అంగుళూరు శివారు వరకు ఫోర్ వే లైన్ రోడ్డు పనులకు సర్వే మంగళవారం మంథని ఎమ్మార్వో ఆరిఫోద్దీన్ నిర్వహించారు. గోదావరి నదిపై 260 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జ్ నుండి మంథని, విలోచవరం, కూచిరాజు పల్లి, అంగుళూరు శివారు వరకు 120 ఫీట్లతో ఫోర్ వే లైన్ రోడ్డు నిర్మించనున్నారు. ఇందుకుగాను మంథని శివారులో 33 ఎకరాల 18 గుంటలు, విలోచవరంలో 9.4, కూచిరాజుపల్లిలో 16.33 మొత్తం 79 ఎకరాల భూమిని రైతులను సేకరించినున్నట్లు ఎమ్మార్వో తెలిపారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవోల ఆదేశాల మేరకు రైతుల సమక్షంలో సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంథని ప్రాంత అభివృద్ధికి తమ పూర్తిగా సహకరిస్తామని ఈ సందర్భంగా సర్వేలో పాల్గొన్న రైతులు మూల పురుషోత్తం రెడ్డి, ఎక్కేటి అనంతరెడ్డి, లోకే మనోహర్, మహా వాది విజయకుమార్, లోకే శరత్, వెంకట్ రెడ్డి, గట్టు కృష్ణ లు తెలిపారు. మంథని గోదావరి నది నుండి శివ్వారం కు బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయితే మంథని ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తమ పూర్తిగా మద్దతుగా ఉంటామని వారు తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో జిపిఓ శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

రుద్రంగికి నేడు మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్

కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

అధ్యక్షుడు ఎర్రం గంగ నరసయ్య



రుద్రంగి, నవంబర్ 10 (జనంసాక్షి)

రుద్రంగి మండల కేంద్రం నుండి కుక్కల గండి తండా వరకు ట్రైబల్ వెల్ఫేర్ నిధులతో నిర్మించనున్న బిటి రోడ్డు, దసరా నాయక్ తండాకు వెళ్లే బ్రిడ్జి నిర్మాణం, సీసీ రోడ్డు పనులకు రేపు బుధవారం సాయంత్రం శంకుస్థాపన జరగనుంది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరు కానున్నారు.రుద్రంగి మండల కేంద్రం నుండి కుక్కల గండి తండా వరకు రూ. 4 కోట్ల 57 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణం, దసరా నాయక్ తండాకు బ్రిడ్జి నిర్మాణం, సీసీ రోడ్డు కోసం రూ. 2 కోట్ల 50 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులకు బుధవారం సాయంత్రం 5 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగా నరసయ్య ఆధ్వర్యంలో మంత్రి పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మండలంలోని మార్కెట్ కమిటీ చైర్మన్, సర్పంచులు, ఉప సర్పంచులు, ప్యాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు, కార్యవర్గం, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్షుడు ఎర్రం గంగ నరసయ్య కోరారు.

జీడికే 11వ గనిలో ప్రమాదం

- గాయపడ్డ కార్మికుడు.. - పరామర్శించిన వడ్డేపల్లి శంకర్..



గోదావరిఖని, జనంసాక్షి సింగరేణి ఆర్జీ.వన్ పరిధి జీడికే.11వ గనిలో బదిలీ వర్కర్ గా పని చేస్తున్న కార్మికుడు రాజశేఖర్ రోడ్డు ప్రమాదంలో మంగళవారం గాయపడ్డాడు. బాధితుడిని హుటాహుటిన గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయిస్తున్నారు. తదనంతరం మెరుగైన వైద్యం కోసం ఆయనను హైదరాబాద్ కు తరలించారు. కార్మికులకు 11వ గనికి వెళ్లడం కోసం ఒక రహదారి ఓసిపి త్రీ మధ్య నుండి బావి వరకు వేయడం జరిగింది. కానీ పలుమార్లు ఆ రహదారిలో గుంతలు ఏర్పడి యాక్సిడెంట్స్ జరిగిన తర్వాత "మేనేజ్మెంట్" కు "రోడ్డు వేయాలని" తెలంగాణ బొగ్గు కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలిపారూ. యాజమాన్యం స్పందించకపోవడంతో ఇటువంటి యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి వెంటనే రోడ్డు యుద్ధ ప్రాతిపాదికన వేయాలని టీబీజీకేఎస్ ఆర్ జీవన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ డిమాండ్ చేశారు. బాధితుడిని పరామర్శించిన వారిలో పిట్ సెక్రటరీలు వాసర్ల జోసెఫ్, అప్సర్ పాష ఉన్నారు.

భూ వివాదంలో దళిత మహిళకు బెదిరింపులు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు.. ఘటనాస్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ..

గంభీరావుపేట, నవంబర్ 10, జనంసాక్షి:



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో భూ వివాదం నేపథ్యంలో దళిత మహిళ అవునూరి సంధ్యను కులం పేరుతో దూషించి, కుటుంబాన్ని చంపుతామని బెదిరించినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు నవంబర్ 9న ఎస్సై ఆర్. బాలరాజు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. మంగళవారం సిరిసిల్ల డీఎస్పీ కె. నాగేంద్రచారి ఘటనాస్థలాన్ని పరిశీలించి విచారణ ప్రారంభించారు.

రత్నాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ ను పరిశీలించిన ఎస్ఈ గంగాధర్

రామగిరి జనం సాక్షి :



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ పరిశీలించారు. 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో రూ.2 కోట్లతో 5 ఏంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయగా ఈ పనులను పరిశీలించారు. 5 ఏంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కు రూ.1.12 కోట్లు ఖర్చు అవుతుండగా, మిగతా డబ్బులతో లైన్ బ్రేకర్ లు, 33 కెవి బస్సెస్, తదితర పనులకు మొత్తం సుమారు రూ.2 కోట్లు అవుతున్నాయి. ఈ పనులను ప్రారంభించారు. మెరుగైన, నాణ్యమైన విద్యుత్ కోసమే ఇప్పుడు ఉన్న 5 ఏంఏ ట్రాన్స్ఫార్మర్ కు అదనంగా మరో 5ఏంఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆపరేషన్స్ డిఈ వెగ్గలం ప్రభాకర్, ఏంఆర్ టి డిఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ రాజమల్లు, ఐఏం గ్రేడ్-1 రాజలింగు, ఎస్ఎల్ఐ మౌలానా, లైన్ ఇన్స్పెక్టర్ ఉదుత భూమయ్య, లైన్ మెన్ బంగారు శివకుమార్, జెఎల్ఏం ఈశ్వరోజు ప్రభాకర్, ఆపరేటర్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ద్వారానే అణగారిన

వర్గాలకు సమన్యాయం

- పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ అంబాల రాజేందర్ మాదిగ

అనంతరం సుల్తానాబాద్ మండల పట్టణ కమిటీలు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎం ఎస్ ఎఫ్ కమిటీలను పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ చెన్నూరు శ్రీనివాస్ మాదిగ,కొండాల రాజేందర్ కుమార్ మాదిగ కమిటీలను ప్రకటించారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గా తిప్పారపు అనిల్ మాదిగ, ఎం.ఎస్.పి మండల అధ్యక్షులుగా రెండవసారి కనకం శంకర్ మాదిగ, ఎన్నికయ్యారు. పట్టణ అధ్యక్షులుగా పల్లె శ్రీనివాస్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులుగా పల్లె శ్రీహర్ష మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ,రానున్న రోజుల్లో రాజాధికారమే లక్ష్యంగా పనిచేస్తామని వివరించారు.

చందనోత్సవం మహా సంప్రోక్షణ

మహోత్సవాలకు ఆహ్వానం

మల్యాల నవంబర్ 10 (జనం సాక్షి)

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు దేవస్థానంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న చందనోత్సవం మహా సంప్రోక్షణ మహోత్సవాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావును కొండగట్టు ఆలయ అధికారులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఈవో అంజనా రెడ్డి, ప్రధానార్చకుడు చిరంజీవ స్వామి,వేద పండితులు పెద్దన్న శర్మ పాల్గొన్నారు.





కన్యకాపరమేశ్వరి దేవాలయం నుంచి ప్రణవి కాలేజ్ వరకు నూతన రోడ్ల విస్తరణ , సైడ్ డ్రైన్ల నిర్మాణ పనుల పర్యవేక్షణ

మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

మంథని, నవంబర్ 10, (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ అభివృద్ధే లక్ష్యంగా గౌరవ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక సహకారంతో డిఎంఎఫ్టి నిధులు 90 లక్షల రూపాయలతో కన్యకాపరమేశ్వరి దేవాలయం నుంచి ప్రణవి కాలేజ్ వరకు నూతన రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రారంభమైన అభివృద్ధి పనులను మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడటంతో పాటు, మురుగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుంది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ . మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, నాయకులు జంబోజు సమ్మయ్య, ఎల్లెంకి వంశీధర్, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సదాశివనగర్, నవంబర్ 10 (జనంసాక్షి):

రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పద్మాజివాడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ రూపేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని తమ పంటకు గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ దేవేందర్, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కమాన్ పూర్ మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కమాన్ పూర్, నవంబర్ 10, (జనంసాక్షి) :



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో బుధవారం ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, సీఈవో తిమ్మరాజు సంతోష్ కుమార్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం ఉదయం 8 గంటలకు జూలపల్లిలో, ఆ తర్వాత పెంచికల్ పేట, నాగారం, రొంపికుంట, గొల్లపల్లి, గుండారం గ్రామాల్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ప్రభుత్వం అందిస్తున్నదని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సందర్భంగా వారు పిలుపునిచ్చారు.



సుదర్శన్ రెడ్డిని కలిసిన

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత యాదవ్

ఎడపల్లి, నవంబర్ 10 (జనంసాక్షి) :

బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని మంగళవారం నూతనంగా ఎంపిక అయిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాలిక రజిత యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాణిక్ రజిత యాదవ్ తో పాటు, ఆమె భర్త ఎడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లయ్య యాదవ్, తానాకలాన్ మాజీ సర్పంచ్ పాల్ద భాస్కర్ రెడ్డి తదితరులు సుదర్శన్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత యాదవ్ మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పెద్దలు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకలాంబ, ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే భూపతి రెడ్డి, నిజామాబాద్ డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, నిజామాబాద్ పట్టణ అధ్యక్షులు బొబ్బలి రామకృష్ణ, నియోజకవర్గ ఇన్చార్జిలకు, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులకు పార్టీ పెద్దలకు ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించి పార్టీకి సేవ చేసే అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత ఉత్సాహంతో పనిచేస్తానని మాణిక్ రజిత యాదవ్ స్పష్టం చేశారు.

రామగుండంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

ప్రజలు సహకరించాలి: గుర్రం శ్రీనివాస్ గౌడ్



గోదావరిఖని, జనంసాక్షి :

జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ ఎస్ ఓ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పి ఎల్ ఎఫ్ ఎస్?2026)లో భాగంగా రామగుండం పట్టణంలో సర్వే నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీని కలిసి సర్వే కరపత్రాలను అందజేసి, సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు.దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలపై విశ్వసనీయ గణాంకాల సేకరణే ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఎంపిక చేసిన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెలా సందర్శించి, మొబైల్ ట్యాబ్ ద్వారా వివరాలు సేకరిస్తామని తెలిపారు. సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు సర్వే సిబ్బందికి సరైన సమాచారం అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నేలకంటి రాము, వార్డు అధికారి సాయి కృష్ణ. , మెప్మా సిబ్బంది ఆర్పీలు ఆవు నూరి స్వరూప, సూర్య కుమారి , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహా సైకిల్ యాత్ర విజయవంతం

హిమ్మత్ నగర్ లో బొడ్డు రవీందర్ కు ఘన సన్మానం



వీణవంక నవంబర్ 10(జనంసాక్షి)

వీణవంక గోదావరి తల్లి కన్నీటి గోస 400 కి మీ మహా సైకిల్ యాత్ర కాళేశ్వరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి,రైతుల పంటలను ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా,వెంటనే రైతులకు నీళ్ళను మోటర్ల ద్వారా ఎత్తి పోయాలని డిమాండ్ చేస్తూ మేడిగడ్డ నుండి కొండపోచమ్మ సాగర్ వరకు 400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర చేసిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొడ్డు రవీందర్ ను ఘనంగా సన్మానించారు.ఈ సైకిల్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి రైతుల పక్షాన బొడ్డు రవీందర్ కు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాళేశ్వరంలో నీళ్ళు లిఫ్ట్ చేయకుండా ఆంధ్రకు కిందికి వదిలేయడం దారుణమని ఇది ఈ ప్రభుత్వం రైతాంగానికి అన్యాయం చేస్తుందని ఇకనైనా మెలుకోని రైతులకు వెంటనే కాళేశ్వరం నీళ్ళను లిఫ్ట్ చేసి రైతుల పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిమ్మత్ నగర్ వార్డ్ మెంబర్లు కర్ణకంటి నవ్య భాస్కర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ గెల్లు రమేష్,నాయకులు ఉమ్మయ్య,శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించాలని బండి సంజయ్‌ను కోరిన నాయకులు

ఇల్లంతకుంట, నవంబర్ 10 (జనంసాక్షి):

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్‌ను స్థానిక నాయకులు పార్లమెంట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంట మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై ఆయనతో చర్చించారు. మండల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో బత్తిని సాయిలు గౌడ్, దేవిశెట్టి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.



పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

రైతులు సద్వినియోగ చేసుకోవాలి : సర్పంచ్ ఎడబోయిన అర్చన, పశు వైద్యాధికారి రామానుజ దాస్..

గంభీరావుపేట, నవంబర్ 10, జనం సాక్షి:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు నెలల లోపు దూడలకు నట్టల నివారణ మందులు అందించారు.పశువుల్లో నట్టల సమస్య వల్ల ఎదుగుదల, ఆరోగ్యం, పాల ఉత్పత్తిపై ప్రభావం పడుతుందని పశువైద్యాధికారి డాక్టర్ రామానుజ దాస్ తెలిపారు. రైతులు, పశువుల కాపరులు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయించి పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నర్మాల సర్పంచ్ ఏడబోయిన అర్చన, పశువైద్య సిబ్బంది నాగభూషణం, ఎండీ మహమ్మద్ పాల్గొన్నారు.

గౌడ కులస్తులపై నార్కోటిక్ అధికారుల వేధింపులు ఆపాలి

❍దాడులు ఆపకపోతే కల్లు దుకాణాలను మూసివేస్తాం

❍జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళీ గౌడ్ డిమాండ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (జనంసాక్షి): గౌడ కులస్తులను లక్ష్యంగా చేసుకుని నార్కోటిక్ అధికారులు కల్లు దుకాణాలపై దాడులు నిర్వహిస్తూ ఇబ్బందులకు గురిచేయడం సరికాదని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళీ గౌడ్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లు దుకాణాల వద్ద అధికారుల దాడుల పేరుతో గౌడ కులస్తులను భయభ్రాంతులకు గురి చేయడం, వారి జీవనోపాధికి ఆటంకం కలిగించడం తగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సంప్రదాయంగా కల్లు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గౌడ కుటుంబాల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, అయితే వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న గౌడ కులస్తులను అనవసరంగా వేధించకూడదని స్పష్టం చేశారు.కల్లు దుకాణాలపై అనవసర దాడులు, వేధింపులు వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో గౌడ కులస్తుల జీవనోపాధిని కాపాడుకునేందుకు కల్లు దుకాణాలను మూసివేసి నిరసన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ విషయంపై ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గౌడ కులస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గౌడ కులస్తుల ఆత్మగౌరవం, సంప్రదాయ వృత్తి, జీవనోపాధి పరిరక్షణ కోసం జై గౌడ ఉద్యమం నిరంతరం పోరాటం చేస్తుందని రంగోల్ల మురళీ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, మొగుళ్ల రామా గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, బొంబోతుల సురేష్ గౌడ్, అధికం నర్సాగౌడ్,కామారెడ్డి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్‌లో ఘనంగా లయన్స్ క్లబ్ మిల్స్ ఆన్ వీల్స్‌అన్నదాన కార్యక్రమం

మేయర్ కొలగాని శ్రీనివాస్ - స్వర్ణలత దంపతుల పెళ్లి రోజు సందర్భంగా 589వ రోజు ఉచిత భోజన పంపిణీ

కరీంనగర్ క్రైమ్ (జనంసాక్షి), నవంబర్ 10:
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ 320జి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిల్స్ ఆన్ వీల్స్ ఉచిత భోజన పంపిణీ కార్యక్రమం మంగళవారం నాటికి 589వ రోజుకు చేరుకుంది. కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ లయన్ కొలగాని శ్రీనివాస్ – లయన్ లేడీ స్వర్ణలత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని మార్కెట్ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పేదలకు, ఆకలితో ఉన్నవారికి అన్నదానతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మేయర్ కొలగాని శ్రీనివాస్ దంపతులకు హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు, ఆనంద ఐశ్వర్యాలు ప్రసాదించి, మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించే శక్తిని ఇవ్వాలని ఆకాంక్షించారు. సమాజంలో ఆకలి నిర్మూలనే ధ్యేయంగా లయన్స్ క్లబ్ నిరంతరం సేవా కార్యక్రమాలు అందిస్తోందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేతుకు కృష్ణ చైతన్య, తొడుపునూరి కార్తీక్, బోడ్ల కృష్ణ, కాడర్ల ప్రభాకర్, మేయర్ కొలగాని శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణలో మిల్స్ ఆన్ వీల్స్ బృందం సభ్యులు లయన్ ముక్క శరత్ కృష్ణ , క్లబ్ ప్రెసిడెంట్ ఉ చీఫ్ కో-ఆర్డినేటర్ లయన్ మియాదం శివకాంత్ పటేల్ , లయన్ బట్టు వినోద్ పటేల్ , లయన్ పెద్ది విద్యాసాగర్ , లయన్ బోడ్ల రవీందర్, లయన్ చిదుర సురేష్ తదితరులు పర్యవేక్షించారు.



ఆర్టీసీ డిపోల పనితీరుపై రీజనల్ మేనేజర్ సమీక్ష

❍ఆపరేషన్స్, మెకానికల్ విభాగాల పనితీరుపై చర్చ

❍డిపోల ఆర్థిక పరిస్థితి, ప్రత్యేక బస్సులకు ప్రయాణికుల ఆదరణపై సమీక్ష

కరీంనగర్ టౌన్, నవంబర్ 10,(జనంసాక్షి) కరీంనగర్ రీజియన్ పరిధిలోని అన్ని ఆర్టీసీ డిపోల పనితీరు, ఆర్థిక పరిస్థితిపై రీజనల్ మేనేజర్ బి. రాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. కరీంనగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న సమావేశ మందిరంలో డిపో మేనేజర్ల తో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భం గా ఆపరేషన్స్, మెకానికల్ విభాగాల్లో అన్ని డిపోల పనితీరును సమీక్షించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ నెలాఖరు వరకు డిపోల ఆర్థిక పరిస్థితి, ఆదాయ వ్యయాల వివరాలపై చర్చించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని అరుణాచలం, శబరిమలై పుణ్యక్షేత్రాలకు నడుపుతున్న ప్రత్యేక బస్సులకు ప్రయాణికుల నుంచి లభిస్తున్న ఆదరణను సమీక్షించారు. ప్రత్యేక బస్సుల నిర్వహణ, ప్రయాణికులకు అందిస్తున్న రవాణా సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్లు (ఆపరేషన్స్) ఎన్. భూపతిరెడ్డి, (మెకానికల్) పి. మల్లేశం, గోదావరిఖని డిపో మేనేజర్ సి.హెచ్. కవిత, హుస్నాబాద్ ఎన్. వెంకన్న, హుజురాబాద్ టి. దయాకర్, కరీంనగర్-1 ఐ. విజయమాధురి, కరీంనగర్-2 రవీంద్రనాథ్, జగిత్యాల ఎన్. రమేశ్, కోరుట్ల ఎన్. మనోహర్, మంథని జి. జ్ఞానేశ్వర్, మెట్‌పల్లి డి. హరి, సిరిసిల్ల జి. భరత్ కుమార్, వేములవాడ బి. శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పి. రవికుమార్, పర్సనల్ ఆఫీసర్ ఎం. సంపత్ కుమార్, కార్యాలయ సూపర్‌వైజర్లు ఎం. ప్రవంతి, ఆర్. జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.





కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, పాల్గొన్న మండల యువ నాయకులు, సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎన్‌యూజేఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా వేల్పుల శ్రీనివాస్, సుదుల వెంకటరమణ

❍కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సభ్యులు

❍ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

❍ టీఎస్‌జేయూ, ఎన్‌యూజేఐ బలోపేతానికి కృషి చేస్తామని వెల్లడి

కరీంనగర్ టౌన్, నవంబర్ 10, (జనం సాక్షి)
నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కౌన్సిల్ సభ్యులుగా వేల్పుల శ్రీనివాస్, సూదుల వెంకటరమణ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి తమ నియామక విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు .జర్నలిస్టుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో జర్నలిస్టు సంఘాల బలోపేతానికి కృషి చేస్తామని నూతన జాతీయ కౌన్సిల్ సభ్యులు తెలిపారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ), నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) సంస్థలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, సామాజిక, ఆర్థిక సమస్యలను జాతీయ స్థాయి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.
జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు, అక్రిడిటేషన్లు, ఆరోగ్య భద్రత, ఇళ్ల స్థలాలు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. తమకు అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా జర్నలిస్టు సమాజానికి సేవ చేసే అవకాశంగా భావించి పనిచేస్తామని వెల్లడించారు.



సంఘటిత పోరాటమే లక్ష్యం
దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కులు, వృత్తిపరమైన భద్రత, సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో ఎన్‌యూజేఐ చేస్తున్న కృషికి అనుగుణంగా తెలంగాణ నుంచి మరింత క్రియాశీలకంగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. పడకంటి శ్రీనివాస్ గాండ్ల చంద్రశేఖర్, సుద్దాల భాస్కర్, చిరంజీవి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమిషనర్..

- పోలీస్ స్టేషన్ పరిధిలోని కీలక పారిశ్రామిక సంస్థలకు పటిష్ట భద్రత కల్పించడంపై ప్రత్యేక నిఘా ఉంచాలి..
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

గోదావరిఖని, జనంసాక్షి :

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం తనిఖీ చేశారు.ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఎన్‌టీపీసీ ఎస్ఐ వెంకట్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్,స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ కేంద్రం సిబ్బందితో మాట్లాడి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సిబ్బంది బ్యారక్‌ను పరిశుభ్రంగా ఉంచాలని,అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగత, శాఖాపరమైన అంశాలతో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్‌టీపీసీ పెద్ద ప్లాంట్ ఉన్నందున ఇది అత్యంత సున్నితమైన, ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని కమిషనర్ పేర్కొన్నారు.ఇక్కడ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే ప్రజలు, ఉద్యోగులు, ఇతరులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలని సూచించారు.భద్రత విషయంలో ఎలాంటి చిన్న విషయాన్ని కూడా నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యమైన అంశాలను



ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ కేటాయించిన విధుల్లో మెరుగైన పనితీరు,క్రమశిక్షణ కనబరచాలని సూచించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ఉన్నతాధికారులను సంప్రదించవచ్చనే నమ్మకాన్ని కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న ప్రధాన నేరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు,నేర నియంత్రణ చర్యలు, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ తదితర అంశాలపై స్టేషన్ ఎస్ఐను అడిగి కమిషనర్ వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని అన్ని విభాగాల పనితీరును సమీక్షించినట్లు తెలిపారు. రిసెప్షన్ కేంద్రం పనితీరు, పెట్రోల్ వాహనాల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, వివిధ విభాగాల పనితీరు,ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలు తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించినట్లు పేర్కొన్నారు. ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్‌టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ వంటి కీలక పారిశ్రామిక సంస్థలు, వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన ఇన్‌స్టాలేషన్లు ఉన్నందున వాటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సీపీ అధికారులకు సూచించారు.ప్రాపర్టీ నేరాల నియంత్రణకు ప్రత్యేక రాత్రి గస్తీ, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు.ప్రధాన రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన సైన్‌బోర్డులు,రోడ్డు ఇంజనీరింగ్ మార్పులను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పనితీరు మెరుగుదలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను కమిషనరేట్ ప్రధాన కార్యాలయం నుంచి అందిస్తామని సీపీ భరోసా ఇచ్చారు. ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీస్ సేవలు అందించేలా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.



సింగరేణి ఫారెస్ట్రీ విభాగం ఉద్యోగిని ఎస్. మైరున్నీజా మృతి పట్ల జి.ఎం. ఆఫీస్ ఉద్యోగుల సంతాపం..

గోదావరిఖని, జనంసాక్షి :

రామగుండం -1 ఏరియా ఫారెస్ట్రీ విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్ గ్రేడ్ -ఏగా విధులు నిర్వహిస్తున్న ఎస్. మైరున్నీజా నిన్నటి రోజు అనారోగ్యంతో హైదరాబాద్లో మరణించారన్న వార్త తెలిసి ఆర్.జి - 1 జి.ఎం. కార్యాలయ అధికారులు, సహోద్యోగులు ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఆర్.జి - 1 జి.ఎం. కార్యాలయము నందు నిర్వహించిన సంతాప కార్యక్రమంలో ఎస్.ఓ. టు జి.ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ మైరున్నీజా సంస్థకు అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆమె మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆమె 27.08.1989 న సింగరేణి సంస్థలో ఉద్యోగంలో చేరి, దాదాపు 37 సంవత్సరాల పాటు అంకితభావంతో, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ సంస్థకు విశేష సేవలందించారని ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు మరియు ఉద్యోగులు మైరున్నీజా కు ఘనంగా నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, అధికారుల సంఘం ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఏఐటీయూసీ ప్రతినిధి ఇజ్జగిరి రాజు, అధికారులు కుమారస్వామి, మోహన్ రావు, హనుమంతరావు, రాజేష్, వేణు, ప్రతాపగిరి రాజు, నీలేష్, జి.ఎం. కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



గొల్ల, కురుమ సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌కు ఘన సన్మానం

ఇల్లంతకుంట, నవంబర్ 10 (జనంసాక్షి):

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గొల్ల, కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంతగిరి సాహిత్య వినయ్ కుమార్‌కు ఘనంగా సన్మానం నిర్వహించారు. మంగళవారం సంఘం భవనంలో గొల్ల, కురుమ సంఘం అధ్యక్షుడు బేరి బాలయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ వినయ్ కుమార్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్‌పర్సన్‌కు సంఘం సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల, కురుమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



బాలికల క్రీడా ప్రతిభకు కె.కె. మహేందర్ రెడ్డి ప్రోత్సాహం అభినందనీయం

ముస్తాబాద్ నవంబర్ 10 (జనం సాక్షి)

తెలంగాణ ఎస్ జి ఎఫ్ అండర్,17 బాలికల క్రికెట్ జట్టును ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.కె. మహేందర్ రెడ్డి గారు సుమారు రూ.50,000 విలువైన ట్రాక్ సూట్లు, వైట్ అండ్ వైట్ క్రికెట్ యూనిఫామ్‌లను అందజేశారు.క్రీడాకారిణులు రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు మరింత ఆత్మవిశ్వాసంతో రాణించాలనే ఉద్దేశంతో ఆయన ఈ సహాయాన్ని అందించడం ఎంతో అభినందనీయంఈ క్రీడా దుస్తులను కె.కె. మహేందర్ రెడ్డి , చేతుల మీదుగా లాంఛనంగా ఆవిష్కరించడం జరిగింది.ప్రస్తుత కాలంలో బాలికలు విద్యతో పాటు క్రీడారంగంలోనూ అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నారని, వారికి సరైన ప్రోత్సాహం, అవసరమైన క్రీడా సామగ్రి అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని తెలిపారు.జట్టు కి శుభాకాంక్షలు తెలియచేసారు. ఇట్టి క్రికెట్ జట్టు నవంబర్ 15 నుండి 20 వరకు జమ్మూకాశ్మీర్ లో జరిగే జాతీయస్థాయి టోర్నమెంట్ లో పాల్గొంటుంది.ఈ కార్యక్రమం క్రీడాకారిణుల్లో నూతన ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపింది.క్రీడాకారిణుల అవసరాలను గుర్తించి రూ.50 వేల విలువైన క్రీడా దుస్తులను అందించిన కె.కె. మహేందర్ రెడ్డి గారికి ఎస్జిఎఫ్ సెక్రెటరీ రవీందర్ రావు, దేవత ప్రభాకర్, అనిల్ గౌడ్, కుంట శ్రీనివాస్ , దేవిడ్సన్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి దాతల ప్రోత్సాహం క్రీడాకారిణుల్లో మరింత ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని పేర్కొన్నారు.

పెద్ద వాల్గోట్ లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

రూరల్ క్యాంపు కార్యాలయంలో ఆరుగురికి చెక్కుల అందజేత..

సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కృతజ్ఞతలు

సిరికొండ, నవంబర్ 10 జనం సాక్షి:

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని రూరల్ క్యాంపు కార్యాలయంలో సోమవారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను పెద్ద వాల్గోట్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఆరుగురికి నాలుగు కళ్యాణలక్ష్మి, రెండు షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.

కళ్యాణలక్ష్మి పథకం కింద తలకట్ల శ్వేత (చిన్న గంగారెడ్డి కుమార్తె), చేపూరి సుస్మిత, గజనబోయిన వర్షిణి, సబ్బని ప్రత్యూష లబ్ధి పొందగా, షాదీ ముబారక్ పథకం కింద హర్ష పర్వీన్, హర్ష లబ్ధి పొందారు.

ఈ కార్యక్రమంలో పెద్ద వాల్గోట్ గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, ఉప సర్పంచ్ తలకట్ల రాములు, నాయకుడు లియాకత్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.





జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పుట్ట శైలజ

మంథని, నవంబర్ 10, (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ పెండ్యాల రామ్ కుమార్ ఇటీవల మరణించగా, ఆయన నివాసానికి వెళ్లిన మంథని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పుట్ట శైలజ మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు.

రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో కామారెడ్డి పోలీసుల పతకాల పంట

ఒక స్వర్ణం, ఎనిమిది కాంస్య పతకాలతో సత్తా..
విజేతలను అభినందించిన ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (జనం సాక్షి)వరంగల్‌లో నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీలు--2026లో కామారెడ్డి జిల్లా పోలీస్ సిబ్బంది సత్తాచాటారు. వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి ఒక స్వర్ణం, ఎనిమిది కాంస్య పతకాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.బ్యాడ్మింటన్‌లో భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బి. లక్ష్మి మహిళల 40 ప్లస్ సింగిల్స్ విభాగంలో స్వర్ణ పతకం సాధించగా, డీఏఆర్‌కు చెందిన ఎల్. బాబాగౌడ్, బి. లక్ష్మి మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకం సాధించారు. ఖోఖోలో బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన డి. బుజ్జి కాంస్యం సాధించారు. హ్యాండ్‌బాల్‌లో డీఏఆర్‌కు చెందిన ఎం. రేఖ, జి. శోభ, పిట్లం పోలీస్ స్టేషన్‌కు చెందిన కె. ప్రియాంక, బీర్కూర్‌కు చెందిన బి. సవితారాణి, పెద్దకొడప్‌గల్‌కు చెందిన ఫి. వాసవి కాంస్య పతకాలు సాధించారు.పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ విధులు, కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే క్రీడల్లో ప్రతిభ చాటడం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళా పోలీసులకు వీరు స్ఫూర్తిగా నిలుస్తారని, భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, డీఎస్పీలు గటుమాల్, ఉదయ భాస్కర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సంపత్, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వధువు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం

ఐదుగురు ప్రముఖ వైద్యులతో వైద్య పరీక్షలు -- బీపీ, షుగర్, రక్త పరీక్షలతో పాటు కంటి అద్దాలు, మందులు ఉచితంగా పంపిణీ



కరీంనగర్ కల్చరల్, నవంబర్ 10, (జనం సాక్షి)ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో కరీంనగర్‌లోని వధువు సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 10వ తేదీన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించ నున్నారు. ఈ శిబిరంలో వివిధ వైద్య విభాగాలకు చెందిన ఐదుగురు ప్రముఖ వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్య సమస్యలపై తగిన సలహాలు, సూచనలు అందించనున్నారు.ఈ వైద్య శిబిరంలో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ చొక్కారపు రాము, కార్డియాలజీ నిపుణులు డాక్టర్ సతీష్ కుమార్ రెంటపల్ల, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సంగు ప్రశాంత్, జనరల్ మెడిసిన్, డయాబెటాలజీ మరియు క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ జి. శిరీష, గైనకాలజీ నిపుణులు డాక్టర్ ఆర్. గౌరి, డాక్టర్ రాధిక వైద్య సేవలు అందించను న్నారు.ఎముకలు, కీళ్ల నొప్పులు, గుండె సంబంధిత వ్యాధులు, జీర్ణకోశ సమస్యలు, మధుమేహం, రక్తపోటు, సాధారణ అనారోగ్య సమస్యలు, మహిళల ఆరోగ్య సమస్యలకు సంబంధించి నిపుణులైన వైద్యులచే పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించనున్నారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఒకే వేదికపై పలువురు వైద్య నిపుణుల సేవలను పొందేలా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈ శిబిరంలో భాగంగా ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు రక్త పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించనున్నారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణీ చేయనున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య పరీక్షలు చేయించుకోలేకపోతున్న పేద ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు.నేటి ఆధునిక జీవన విధానంలో ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గడం వంటి కారణాలతో అనేకమంది వివిధ అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, చాలా మంది తమ ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలో గుర్తించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్ వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ఆరోగ్య ఇబ్బందులను తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ఈ సమాచారం తెలియజేసి శిబిరానికి హాజరయ్యేలా ప్రోత్సహించాలని నిర్వాహ కులు కోరారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ద్వారా ఆరోగ్యవం తమైన సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో బ్రీజేష్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు డాక్టర్లు మూడో డివిజన్ మరియు 28వ డివిజన్ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

యాసంగిలో తక్కువ నీటి ఉపయోగ పంటలే శ్రేయస్కరం



ఏఎంసీ చైర్మన్ తిరుపతి
రుద్రంగి రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావం, పంటల రక్షణపై అవగాహన

రుద్రంగి నవంబర్ 10 (జనం సాక్షి)రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని రైతు వేదికలో వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం, పంటల సంరక్షణ మరియు యాసంగి పంట మార్పిడిపై రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి మాట్లాడుతూ.... యాసంగిలో తక్కువ నీటి ఉపయోగ పంటలే శ్రేయస్కరం అని,నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అధిక నీటి అవసరమున్న పంటల సాగుపై పునరాలోచించాలని రైతులకు సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా పసుపు,వెల్లుల్లి, మిరప, ధనియాలు వంటి పంటల సాగు యాజమాన్య పద్ధతులు,ప్రత్యామ్నాయ పంటల ఎంపిక మరియు నీటి సమర్థవంతమైన వినియోగంపై సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి సంపత్, ఎంపీడీఓ నటరాజ్, ఎంఏఓ సాయి కిరణ్, ఎంఆర్ఓ పుష్పలత, ఏఈఓ జ్యోతి, గ్రామ సర్పంచ్ గండి నారాయణ తదితరులు హాజరయ్యారు.రైతు వేదికలో సమావేశం ముగిసిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా ప్రగతిశీల రైతు సుమంతు రాజిరెడ్డి పొలాన్ని ఎంఏఓ ఫీల్డ్ విజిట్ చేశారు. ఈ ఫీల్డ్ విజిట్‌లో ఎంఏఓతో పాటు ఏఈఓలు పాల్గొని పంటల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, రైతుకు తగిన సలహాలు, సూచనలు అందించారు.

శంకరపట్నం నూతన ఎస్సైగా నరేష్ రెడ్డి

బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సైకి పోలీసు సిబ్బంది స్వాగతం



శంకరపట్నం నవంబర్ 10 జనం సాక్షి:శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఎన్. నరేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన కె. శేఖర్ రెడ్డి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నరేష్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సైకి ఏఎస్ఐ సంపత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌తో పాటు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఏఎంసీ వైస్ చైర్మన్ మేడ భాస్కర్‌కు ఘన సన్మానం



గంభీరావుపేట, నవంబర్ 10, జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీ రావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నియమితులైన ఏఎంసీ వైస్ చైర్మన్ మేడ భాస్కర్‌ను మాల కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల కుల సంఘం అధ్యక్షుడు మేడ రవి, సంఘ సభ్యులు పాల్గొని భాస్కర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మేడ భాస్కర్ మాట్లాడుతూ తనను సన్మానించిన మాల కుల సంఘానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. మాల పోచమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నేర నియంత్రణపై ప్రత్యేక నిఘా ఉంచాలి
ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి

: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



ఇల్లంతకుంట, నవంబర్ 10 (జనంసాక్షి): ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధులు, కేసుల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు.నేర నియంత్రణపై నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రౌడీషీటర్లు, అసాంఘిక శక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన కేసుల్లో జాప్యం చేయకుండా దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు.బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో రాత్రి గస్తీ ముమ్మరం చేయాలని, వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.ఈ తనిఖీలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ నాగేశ్వరరావు, ఎస్ఐ ఉపేంద్రచారి, లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



మంథని, నవంబర్ 10,(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పుప్పాల తిరుపతి తండ్రి రామయ్య మృతి చెందగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ మంగళవారం వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొని, స్వయంగా పాడె మోస్తూ రామయ్య అంతిమ సంస్కారాల్లో భాగస్వాములయ్యారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.